www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 2 నవంబర్ 2025
5
కాకినాడ



పాఠశాలలో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి - గండేపల్లి

స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలను డిఇఒ పి.రమేష్ ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నిర్వాహకులతో మాట్లాడారు. భోజనం రుచిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మార్చి నెలలో నిర్వహించే 10వ తరగతి పరీక్షలకు సంబంధించి వసతి సౌకర్యం, ఫర్నిచర్ లభ్యత, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం వంటి అంశాలపై చర్చించారు. ఉపాధ్యాయుల హ్యాండబుక్స్, మార్కుల పుస్తకాలు, విద్యార్థుల మూల్యాంకణం పుస్తకాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో పరీక్షల సన్నద్ధతపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డివైఇఒ శ్రీప్రభాకర్‌శర్మ, ఎంఇఒలు కెహెచ్.నాయక్, వెంకటరెడ్డి, సెక్రటరీ వెంకట్రావు పాల్గొన్నారు.

రహ'దారుణాలకు' మోక్షమ్యెపుడో.?

- అద్వాన్నంగా దర్శనమిస్తున్న రోడ్లు
- పెద్ద పెద్ద గుంతలతో పాట్లు
- ప్రమాదాల బారిన ప్రయాణికులు
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం



రామవరం రోడ్డుపై వల వేసి చేపలు పడుతూ నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

గత వైసిపి ప్రభుత్వం రోడ్ల మరమ్మతుల విషయంలో పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. అన్ని ప్రాంతాల రహదారులను విస్మరించింది. దీంతో 2024 ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని సైతం మూటగట్టుకుంది. అయితే ఎన్నికల సమయంలో రోడ్ల దుస్థితిపై ధ్వజమెత్తిన కూటమి నేతలు ప్రస్తుతం వాటిని బాగు చేయడంపై శ్రద్ధ చూపలేకపోతున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టే విధంగా పెద్ద ఎత్తున ప్రకటనలు చేసినప్పటికీ ఆచరణలో రోడ్ల మరమ్మతుల విషయాన్ని పూర్తిగా పక్కన పెట్టేసింది. గతంలో జనసేన కార్యకర్తలు గుంతలు పడిన రోడ్ల వద్ద ఆందోళనలు చేశారు. బ్యానర్లు, ప్లకార్డులను సైతం ప్రదర్శించి రహదారులను బాగు చేయాలంటూ పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. కూటమిలో భాగస్వామిగా ఉన్న అదే జనసేన పార్టీ నేతలు ప్రస్తుతం కనీసంగా నోరు మెదపని పరిస్థితి నెలకొంది.

చెరువులను తలపిస్తున్న రోడ్లు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 10,859 కిలోమీటర్ల పొడవున జాతీయ రహదారులు (ఎన్‌హెచ్) 16, 216 ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రహదారులు ఉన్నాయి. కాకినాడ జిల్లాలో 3,060 కిలోమీటర్లు, తూర్పుగోదావరి జిల్లాలో 4,329, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 3,466 కిలోమీటర్లు ఉన్నాయి. వీటి పరిధిలో 1300 కిలోమీటర్లు పైనే రహదారులు పూర్తిగా దెబ్బతిన్నట్లు ఆయా శాఖల అధికారులు గతంలోనే గుర్తించారు. కొన్ని రోడ్లు బాగానే ఉన్నా ఎక్కువ వాహనాలు నడిచే రోడ్లు దారుణంగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల మరమత్తులను తీవ్ర నిర్లక్ష్యం చేయడంతోనే అనేకమంది ప్రయాణికులు అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం కనీసంగా రోడ్ల గుంతలను పూరిస్తుంది అనుకుంటే ఆ పనులు నిర్వహించలేకపోతోంది. ఏవో కొన్నిచోట్ల అక్కడక్కడ కొన్ని గుంతలను పూడ్చినప్పటికీ వర్షాలకు మళ్ళీ అవి పెద్ద పెద్ద గోతులు మయంగా మారిపోయాయి. దీంతో తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గోతుల్లో పడి అనేకమంది కాళ్ళు, చేతులు విరగొట్టుకుంటున్నారు. తలకు పెద్ద పెద్ద గాయాలు అవుతున్నాయి. ప్రాణాలను దక్కించుకున్న వారు కొందరైతే పలువురు ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఇటువంటి సంఘటనలు అన్నిచోట్లా నిత్యం జరుగుతూనే ఉన్నాయి. కానీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం శోచనీయమని పలువురు ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామర్లకోట నుంచి రాజానగరం వెళ్ళే ఎడిబి రోడ్డు పనులు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా సూరంపాలెం నుంచి రాజానగరం మార్గం మధ్యలో పలుచోట్ల ఎడిబి రోడ్డు పనులు నత్తనడకన జరుగుతున్నాయి. దీంతో ఈ రోడ్డుపై వెళుతున్న ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని రామవరం నుంచి రాజుపాలెం రోడ్డుపై ఏర్పడిన గుంతల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నేళ్లుగా ఈ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు నరకం చవిచూస్తున్నప్పటికీ అధికారులకు పట్టడం లేదు. అనేకసార్లు స్థానిక ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూకి విన్నవించినా పట్టించుకోవడం లేదనే విమర్శలు ఆయనపై వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో స్థానికులు ఇటీవల పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. గుంతలు పడిన రహదారి చెరువును తలపిస్తుండడంతో వలవేసి చేపలను పడుతూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. కిర్లంపూడి మండలం బూరుగుపూడికి చెందిన సామాజికవేత్త పాఠంశెట్టి సూర్యచంద్ర ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ తీరుని ఎండగట్టారు. సామర్లకోట నుంచి కాకినాడ వెళ్లే సుమారు 15 కిలోమీటర్ల రోడ్డు గుంతలమయంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చిన్న చిన్న మరమ్మతులు చేపట్టినా మళ్లీ యథాస్థితికి చేరింది. పిఠాపురం మండలం ఎస్‌కె.పాలెం నుంచి పిఠాపురం వెళ్లే రహదారి సైతం పెద్దపెద్ద గుంతలతో ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తుంది. స్థానిక ఎంఎల్ఎ, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ గతంలో రహదారుల నిర్మాణంపై హామీ ఇచ్చినా నేటికీ నెరవేర్చలేదని పలువురు విమర్శస్తున్నారు. అటు తుని నియోజకవర్గంలోని బీచ్ రోడ్డు పరిస్థితి ఆగమయ్య గోచరంగా మారింది. ఈ మార్గంలో వందలాది హేచరీలు ఉండడంతో అనేకమంది ఉద్యోగులు, ఇతర ప్రయాణికులు ప్రయాణాలు సాగిస్తున్నారు. పెద్ద పెద్ద గుంతలు ఉండడం వల్ల గత ఏడాది కాలంలో సుమారు పదిమంది వరకు ప్రమాదాలకు గురై తీర ప్రాంతవాసులు మరణించారని స్థానికులు చెబుతున్నారు. 150 మందికి పైగా గాయాలయి ప్రాణాలతో బయటపడ్డారని తెలిపారు. తొండంగి మండలం ఎల్లయ్యపేట వద్ద భారీ గుంతలు పడడంతో గ్రామస్తులు ప్రభుత్వానికి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. గుంతలలో వలలు వేసి చేపలను పడుతూ తమ ఆందోళన ద్వారా స్పందించాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. కాకినాడ ఉప్పాడ బీచ్ రోడ్డు ఎప్పటికప్పుడు ధ్వంసం అవుతుంది. పాలకులు హామీలు ఇస్తున్నా ఈ రోడ్డు దుస్థితిని బాగు చేయటానికి ముందుకు రావడం లేదు. గొల్లప్రోలు, ఏలేశ్వరం, గండేపల్లి, సామర్లకోట, పెద్దాపురం, కరప, కాకినాడ రూరల్ ఇలా జిల్లాలో అన్ని మండలాల్లోనూ ప్రధాన రహదారులు మరమ్మతులకు గురైనప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. అధ్వానంగా మారిన రహదారులలో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణాలు సాగిస్తున్న పలువురు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారు. వివిధ సందర్భాల్లో కాకినాడ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే నెలకు సగటున 23 మరణాలు సంభవిస్తున్నాయి.

స్పందించకపోతే ఉద్యమం



ఎన్నికలకు ముందు అడుగుకో గొయ్యి, గజానికో గుంత అనే నినాదంతో తక్షణం రహదారులు నిర్మించాలని గత వైసిపి ప్రభుత్వాన్ని అందరం కలిసి దుమ్మెత్తి పోసాము. కూటమి ప్రభుత్వంలో రహదారులకు మహర్దశ వస్తుందని వెంటనే రోడ్లు నిర్మిస్తారని ఆశపడ్డ ప్రజలకు 16 నెలలవుతున్నా నేటికీ నిరాశే ఎదురైంది. అనేక రోడ్లు నేటికీ మరమ్మతులకు నోచుకోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించక పోతే జిల్లాలోని అందర్నీ కలుపుకుని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం.

-పాఠంశెట్టి సూర్యచంద్ర, జగ్గంపేట నియోజకవర్గం



ముగింపు సభలో మాట్లాడుతున్న ఆహ్వాన సంఘం అధ్యక్షులు జ్యోతుల నవీన్

సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

భవన నిర్మాణ రంగంలోని అన్ని విభాగాల కార్మికులు సంఘటిత ఉద్యమానికి సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జీ పిలుపునిచ్చారు. స్థానిక కాపు కల్యాణ మండపంలో జరుగుతున్న ఎపి బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా 2వ మహాసభ రెండో రోజు ఘనంగా జరిగింది. తొలుత కార్మిక జెండాను రావులమ్మతల్లి తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బోర సత్తిబాబు ఆవిష్కరించారు. సభ వేదిక వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి శేషబాబ్జీ పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. యూనియన్ అధ్యక్షులు నిట్ల శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో శేషబాబ్జి మాట్లాడారు. ఎన్నో ఏళ్ళుగా కార్మికులుగా పని చేస్తున్న వారు నేటికీ అలానే ఉన్నారని అన్నారు. భవనాలను సుందరంగా తీర్చిదిద్దే ఆ కార్మికులకు సొంత ఇల్లు లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం జిఒ నెంబర్ 1214 తీసుకువచ్చి భవన నిర్మాణ సంక్షేమ బోర్డును నిలిపివేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్న సంక్షేమ బోర్డు ఊసెత్తడం లేదన్నారు. వెంటనే సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆహ్వాన సంఘ అధ్యక్షులు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ గత వైసిపి పాలనలోనే కార్మిక సంక్షేమ బోర్డు నిధులు రూ.3 వేల కోట్లను పక్కదారి పట్టించిందని ఆరోపించారు. గత టిడిపి పాలనలో కార్మిక సంక్షేమ బోర్డులో రూ.3 వేల కోట్లు ఉండేవని, ఆ నిధులతో సంఘ సభ్యులకు అవసరమైన సంక్షేమ కార్యక్రమా లను అమలు చేసినట్లు గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న రూ.3 వేల కోట్లను పక్కదారి పట్టించిందని ఆరోపించారు. కార్మికులంతా సంఘటితంగా ఉంటే మీకు తోడుగా మేము ఉండేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్.రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు చెక్కల రాజ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, జిల్లా నాయకులు కె.చిన్న, నందీశ్వరుడు, ఆకుల సత్యనారాయణ, నడిగట్ల సత్తిబాబు, దేగల సత్యనారాయణ, విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మం, రావులమ్మతల్లి తాపీ మేస్త్రి సంక్షేమ సంఘం అధ్యక్షులు కొల్లి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా గడిగట్ల సత్తిబాబు, గౌరవ సలహాదారుగా కరణం విశ్వనాథం, జిల్లా అధ్యక్షులుగా నిట్ల శ్రీను, కార్యనిర్వాహక అధ్యక్షులుగా చెక్కల రాజ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రొంగల ఈశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఆకుల సత్యనారాయణ, జీవ, సహాయ కార్యదర్శు లుగా పప్పుల వీరబాబు, కొల్లి సత్తిబాబు, కోశాధి కారిగా నందేశ్వరరావు, కమిటీ సభ్యులుగా లోవ బాబు, కె.వీరబాబు, ఆనందరావు, శ్రీనివాసరెడ్డి, రమణ, సత్యనారాయణ, స్వామి, రాము, శ్రీరం సత్తిబాబు, తాటిశెట్టి గంగ, దుర్గాప్రసాద్ ఎన్నికయ్యారు.



అభివాదం చేస్తున్న నూతన కార్యవర్గం ప్రతినిధులు



ధర్నా చేస్తున్న యూనియన్‌కు చెందిన కార్మికులు

కార్మికుల జీతాలు పెంచాలి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో శానిటేషన్ విభాగంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేసే కార్మికుల జీతాలను పెంపుదల చేయాలని యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. శనివారం ఆసుపత్రి వద్ద యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు సిహెచ్.విజయ్‌కుమార్, సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడారు. క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ కాంట్రాక్ట్ సంస్థతో 7 దఫాలు చర్చలు జరిపిన జీతాల పెంపుదలలో సంస్థ ముందుకు రావడం లేదన్నారు. కార్మికుల పక్షాన జిజిహెచ్ సూపరింటెండెంట్, ప్రిన్సిపల్ బాధ్యత తీసుకుని కాంట్రాక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మూడేళ్లపాటు ఇదే సంస్థ కొనసాగే అవకాశం ఉన్నందున ప్రస్తుతం అంగీకరించిన జీతంతోనే కార్మికులు మూడేళ్లు పని చేయాల్సి వస్తుందన్నారు. కావున వేతన పెంపుదల చర్చలు త్వరితగతిన పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె.శేషు, ఆర్.రమేష్, ఎస్.వాసు, జె.లక్ష్మీప్రియ, ఎం.ఏసు, బి.శ్రీకాంత్, ఆర్.తలుపులమ్మ, డి.దుర్గాప్రసాద్, ఎం.రవి, ఎం.కుమారి, బి.కృష్ణవేణి, బి.మంగతాయారు, డి.శారద, జి.రవిబాబు, వివిఎన్.కుమార్ పాల్గొన్నారు.

800 సెల్‌ఫోన్లు రికవరీ



సెల్ ఫోన్ల రికవరీపై మాట్లాడుతున్న ఎస్‌పి బిందుమాధవ్, ఇతర అధికారులు

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో దొంగిలించబడ్డ లేదా పోగొట్టుకున్న రూ.కోటి 36 లక్షలు విలువ చేసే 800 సెల్ ఫోన్‌లను ఐటీ విభాగం రికవరీ చేసినట్లు ఎస్‌పి బిందుమాధవ్ తెలిపారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి ఆయా సెల్‌ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ మోబి ట్రాక్ కింద సైబర్ క్రైమ్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నెట్‌వర్క్ నిఘా, డేటా విశేషణ పద్ధతులను ఉపయోగించి భారీ స్థాయిలో మొబైల్ ఫోన్ల రికవరీ చేసినట్లు తెలిపారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న సందర్భంలో ఐటీ కోర్‌కు వచ్చిన ఫిర్యాదు సిఇఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 10 విడతల్లో రూ.5,37,77,000 విలువ చేసే 3351 మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ మోబి ట్రాక్‌కు అధునాతన డిజిటల్ ఫోరెన్సిక్, జిపిఎస్ ట్రాకింగ్, ఐఎంఇఐ ట్రేసింగ్, సైబర్ నిఘా టూల్స్ ప్రధాన కారణమన్నారు. మొబైల్ పోగొట్టుకున్న వెంటనే బ్యాంక్ ఖాతాలను బ్లాక్ చేయాలని, సిమ్ కార్డు డిసేబుల్ చేయాలన్నారు. మోబి ట్రాక్ నెం.9490617852కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనేముందు కొనుగోలు దారులు ఫోన్ యొక్క బాక్స్, బిల్లు చూసి ఫోను అమ్మే వ్యక్తి వివరాలు ఢిల్లీలో ఉన్న వివరాలతో సరిపోల్చుకొని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అపరిచితుల నుంచి ఫోన్లను కొనుగోలు చేయడం ద్వారా సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ సమావేశంలో ఐటీ కోర్ టీం సిఐ డి.దుర్గాశేఖర్‌రెడ్డి, ఎస్‌బి డిఎస్‌పి కెవివి.సత్యనారాయణ, డిసిఆర్‌బి సిఐ రవికుమార్, ఐటీ కోర్ సిబ్బంది, బాధితులు పాల్గొన్నారు.

తొలి ఏకాదశి ఆదాయం రూ.60 లక్షలు

ప్రజాశక్తి - శంఖవరం



క్యూలో బారులు తీరిన యాత్రికులు

కార్తీకమాసం పురస్కరించుకొని అన్నవరం సత్యదేవునికి వివిధ సేవా టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ.60 లక్షలు ఆదాయం లభించింది. ఈ మాసంలో తొలి ఏకాదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో అధికారులు వేగుజామున మూడు గంటల నుంచి స్వామి వ్రతాలు, దర్శనాలు కల్పించారు. యాత్రికుల రద్దీకి తగినట్లుగా దేవస్థానం ఇఒ సుబ్బారావు, ఛైర్మన్ ఐవి.రోహిత్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేశారు. వ్రత మండపాలు వద్ద దర్శన్ క్యూ లైన్ వద్ద ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తొక్కిసలాటలు లేకుండా యాత్రికులు మొక్కులు చెల్లించుకున్నారు. యాత్రికులకు పులిహోర, దద్దోజనం, పిల్లలకు పాలు అందజేశారు.

వైద్య కళాశాలల ప్రయివేటీకరణతో నష్టం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



సంతకాలు సేకరిస్తున్న గిరిబాబు

వైద్య కళాశాల ప్రయివేటీకరణతో పేద విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందని వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. శనివారం మండలంలోని ధర్మవరంలో తూపాటి మణికంఠ నివాసం వద్ద రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరించి ప్రజలకు వైద్యాన్ని చేయనుందని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి నాని, బెహర దొరబాబు, జువ్వల చిన్నబాబు, జువ్వల బాబులు, రాపా గుర్రాజు, బొల్లు నాని, దొడ్డిపట్ల సోమన్న దొర పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల పరిశీలన

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఏలేరు గొర్రెకండి వద్ద ఏర్పడిన గండితో నీట మునిగిన పంట పొలాలను జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను ప్రభావంతో వచ్చిన వర్షం, ఈదురుగాలులతో ఎటువంటి ప్రాణనష్టం కలగకుండా విపత్తును ఎదుర్కొన్నామని, అయితే ఏలేరుకు వచ్చిన వరదతో గొల్లప్రోలు గొర్రెకండి వద్ద పడిన గండికి తక్షణమే అడ్డుకట్ట వేయడంతో పంట పెద్దఎత్తున నష్టపోకుండా నివారించినట్లు తెలిపారు. ఎంత మేరకు పంట నష్టం జరిగిందో అంచనా వేసి నష్టపోయిన రైతులకు పరిహారాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ పర్యటనలో ఏలేరు ప్రాజెక్ట్ ఛైర్మన్ మొరాలశెట్టి సునీల్‌కుమార్, వైస్ ఛైర్మన్ ఊట రామకృష్ణ, జనసేన నాయకులు బస చిట్టిబాబు, మామిడాల సూరిబాబు, గొల్లపల్లి బాబి, వినుకొండ అమ్మాజీ, ఇరిగేషన్ అధికారి రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

ప్రజాశక్తి - ఏలేశ్వరం, సామర్లకోట



ఏలేశ్వరంలో నివాళులర్పిస్తున్న సంఘం సభ్యులు

భాష ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణ త్యాగం మరువలేనిదని జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గొల్లపూడి త్రిమూర్తులు అన్నారు. శనివారం స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆంధ్ర రాష్ట్ర అవతరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బోదిరెడ్డి గోపి, మూది నారాయణ స్వామి, చలంచర్ల రత్నాజీ, కరోతి గాంధీ పాల్గొన్నారు. అలాగే సామర్లకోటలో జరిగిన కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, భీమేశ్వరాలయం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్, టిడిపి పట్టణ గౌరవ అధ్యక్షులు అడబాల కుమారస్వామి, కౌన్సిలర్‌లు బలుసు వాసు, జయలక్ష్మి, పిల్లాడి సత్యవతి, టిడిపి యూత్ అధ్యక్షులు వల్లూరి దొరబాబు, సొసైటీ అధ్యక్షుడు పైన్ని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపిడిఒగా బాధ్యతల స్వీకరణ


ప్రజాశక్తి - కరప



ఎంపిడిఒకు స్వాగతం పలుకుతున్న సిబ్బంది

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జె.శ్రీనివాస్ శనివారం బాధ్యతల స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ప్రజాప్రతినిదులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతానని అన్నారు. అనంతరం డిప్యూటీ ఎంపిడిఒ సలాది వెంకట శ్రీనివాస్, ఎఒ నరసింహం, పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందించే శుభాకాంక్షలు తెలిపారు.

కార్టూ'నిజం'



కనుమరుగైన ఊరి జ్ఞాపకంగా బావి..

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి



సముద్రపు కోతలో నిలబడిన భావి

విపత్తు సమయాలలో సముద్రపు అలల ఉధృతికి ఉప్పాడ ఊరు కనుమరుగు అవుతున్న బావి మాత్రం అలల తాకిడిని తట్టుకొని నిలబడింది. మండలంలోని తీరప్రాంత గ్రామాలు ప్రతి నిత్యం ప్రమాదకరంగానే ఉంటాయి. ఆకాశంలో మబ్బేసినా చిన్న చినుకు పడినా ఇక్కడ కెరటాలు ఎగిసిపడతాయి. రాకాసి అలలు మీద పడతాయి. ఉప్పాడ ఊరు సముద్రంలో కలిసిపోతుంది. దీనికి ఎన్నో ప్రత్యక్ష ఉదాహరణలున్నాయి. ఇప్పటికే రెండు కిలోమీటర్ల మేర ఊరు సముద్రంలో కలిసిపోయింది. ఆలయాలు, గెస్ట్ హౌస్‌లు, వందల ఇళ్లు సముద్రంలో కలిసిపోయాయి. ప్రస్తుతం ఉప్పాడ కొంతమేర మాత్రమే కనిపిస్తోంది. దీనిని శాశ్వతంగా కాపాడేందుకు స్థానిక ఎంఎల్‌ఎ, డిసిఎం పవన్‌కల్యాణ్ రక్షణ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రంతో చర్చిస్తున్నారు. ఇదిలావుంటే, మొంథా తుపాను ఈ ప్రాంతాన్ని ఊపేసింది. ఇక్కడ ఎంత మేర సముద్రంలో కలిసిపోయింది అనడానికి ప్రత్యక్ష ఉదాహరణగా ఒక బావి కనిపిస్తోంది. ఉప్పాడ పాత మార్కెట్ వద్ద 40 అడుగుల బావి ఇలా కెరటాలు వచ్చినప్పుడు పైకి కనపడుతుంది. దీని చుట్టూ ఉండే ఆలయాలు, ఇళ్లు సముద్ర గర్భంలో కలిసిపోయాయి. వాటిని గుర్తు చేసేందుకు ఈ బావి కనిపిస్తోంది. ఎన్ని కెరటాలు వచ్చినా ఈ బావి మాత్రం తట్టుకు నిలబడటం చర్చానీయాంశంగా మారింది.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

చెరువు కాలుష్యం నుంచి కాపాడండి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట శివారు కక్కిరి దొడ్డి చెరువు కాలుష్యం నుంచి విముక్తి కల్పించాలని కోదండరామపురం వాసులు కోరారు. శనివారం కాలనీవాసులు తహశీల్దార్ కొవ్వూరీ చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్యలను కలిసి వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జై భీమ్ యంగ్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు వారితో మాట్లాడుతూ చేపల చెరువుగా లీజుకు ఇవ్వడంతో పెంపకం దారులు 2 రోజులకోసారి కోళ్ల వ్యర్థాలను చేపలకు మేతగా వేస్తున్నారని వివరించారు. దీంతో చెరువు నుంచి దుర్వాసన వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చెరువులో నీటిని పశువులకు తాగునీరుగా, శ్మశానంలో అంత్యక్రియలు నిర్వహించిన అనంతరం ప్రజలు స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు. తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై తహశీల్దార్ స్పందించి తక్షణమే ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీకి నోటీసులు జారీ చేయాలని, వారితో సమావేశం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ముమ్మిడి రమణ, కార్యదర్శి సత్తిబాబు, శ్రీను, వినోద్, కన్నా బత్తుల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

3న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శతాబ్ది పార్కు వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆర్‌డిఎస్ఎస్ పనుల నిమిత్తం ఈనెల 3 తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా ఉండదని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎవిఎన్‌డిఎస్.ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల పాత పెద్దాపురం, దర్గా సెంటర్, శెట్టిగపేట, తాడితోట, కుమ్మర వీధి, నాగేశ్వరరావు వీధి, పాత బస్టాండ్, వజ్జుల వారి వీధి, మిరపకాయలు వీధి, మెయిన్ రోడ్, కొత్తపేట, నువ్వుల గుంట వీధి, గోలివారి వీధి, అంకయ్య పేట ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

సామినేని హత్య దారుణం

ప్రజాశక్తి - సామర్లకోట

సిపిఎం నేత సామినేని రామారావు హత్య దారుణమని వామపక్షవాది కరణం ఏడుకొండలు శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ నేరానికి పాల్పడిన హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రామారావు మరణం తెలంగాణ ప్రజా ఉద్యమాలకు, సిపిఎంకు తీరని లోటని న్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్న పార్టీని అణచివేయాలనే కుట్రలో భాగమే సామినేని హత్యా ఉదంతమని అన్నారు. పోరాటమే నా జీవితం అన్నట్లుగా పని చేసిన చింతకాయల బాబూరావు అకాల మరణం ఆవేదనకు గురి చేసిందన్నారు.

నేరాలు ఘోరాలు

కోటిపల్లిలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కోటిపల్లి రేవులో వల్లం భాస్కరరావుకి చెందిన హోటల్, ఆ వెనక గల ఇల్లు శనివారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. భాస్కరరావు అమ్మ వల్లం వెంకటరత్నం వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి అగ్నిప్రమాదం జరిగినట్లు తెలిసింది. ఇదే సమయంలో కుమారుడు మంచినీళ్లకు వెళ్లగా, కోడలు ఆస్ప త్రికి వెళ్లడంతో ప్రమాదం తప్పింది. ప్రమాదంలో రెండు కుటుంబాలు నిరా శ్రయులయ్యారు. సంఘటనా స్థలాన్ని అధికారులు పరిశీలించారు రామచం ద్రపురం ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంటలను అదుపు చేశారు. బాధితులను ఆదుకోవాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

గుర్తు తెలీని మృతదేహం లభ్యం

ప్రజాశకి - యు.కొత్తపల్లి

సముద్ర తీరం ఒడ్డుకు ఒక గుర్తుతెలియని మృతదేహం కొట్టుకు వచ్చిందని ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. కోనపాపపేట గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పార్వతీ పరమేశ్వరి హేచరీ సమీపా సముద్రపు గట్టు రాళ్ల గుట్ట మధ్యలో ఇరుక్కొని కుళ్ళిన పురుషుని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. విఆర్ఒ ఇచ్చిన సమాచారంతో సంఘటనా ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు ఎస్ఐ తెలిపారు. తుపాను ప్రభావంతో సముద్రంలో కొట్టుకొచ్చి రాళ్ళల్లో చిక్కుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు ఆయన తెలిపారు.

ఆర్‌టిసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గోకవరం

ఆర్‌టిసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తపల్లిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గంగవరం మండలం జడేరు గ్రామానికి చెందిన షేక్ సాయిబాబా(35) తన గ్రామానికి వెళ్లేందుకు కొత్తపల్లి బస్‌స్టాప్ వద్ద ఉండగా ఆర్‌టిసి బస్సు సాయిబాబాను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108 వాహనంకు ఫోన్ చేయడగా వాహనం వచ్చేసరికే సాయిబాబా మృతి చెందినట్టు వాహన సిబ్బంది తెలిపారు

పెయింటింగ్ పనికి వెళ్తూ మృతి

ప్రజాశక్తి - సీతానగరం

తెలంగాణలో పెయింటింగ్ పని నిమిత్తం హైదరాబాద్ వెళ్తున్న సీతానగరం గ్రామానికి చెందిన పొట్నూరి అరుణ్ కుమార్ రైలు ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం తెల్లవారుజామున తెలంగాణలోని ఖమ్మం జిల్లా మధిర రైల్వే స్టేషన్ సమీపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. మధిర రైల్వే స్టేషన్ దగ్గరలో ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి మరణించినట్టు తెలిసంది. యువకుడి మరణవార్త తెలుసుకున్న కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదం నెలకొంది.

ప్రయివేటీకరణ ప్రతిపాదన విరమించుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని పార్కుల ప్రయివేటీకరణ ప్రతిపాదనను విరమించుకోవాలని సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నగరంలో పాలకవర్గం లేకపోవడం వల్ల నగర సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం కావడం లేదన్నారు. స్మార్ట్ సిటీ పథకంలో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా నగరంలో ముంపు సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారం కాలేదన్నారు. నగర శివార్లలో తాగునీటి సమస్య కొనసాగుతూనే ఉందన్నారు. ఆదాయాన్ని సమకూర్చుకునే పేరుతో ప్రజల సొమ్ముతో అభివృద్ధి చేసిన పార్కులను ప్రయివేటుపరం చేసే ప్రతిపాదనలు విరమించుకోవాలన్నారు. పార్కుల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా శనివారం నిరసన చేపట్టిన గాంధీనగర్ పార్క్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు సిపిఎం అభినందనలు తెలియచేస్తుందన్నారు.



నివాళులర్పిస్తున్న తహశీల్దార్, గ్రామస్తులు

ఘనంగా దేవులపల్లి జయంతి

ప్రజాశక్తి - సామర్లకోట

భావకవి దేవులపల్లి కృష్ణశాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలోని దేవులపల్లి స్వగ్రామం చంద్రంపాలెం గ్రామంలో ఆయన స్వగృహంలో నిర్వహిస్తున్న పాఠశాలలో శనివారం జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని దేవులపల్లి సాహితీ సేవలను కొనియాడారు. తొలుత ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ యడ్ల శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.



రిలే దీక్షను కొనసాగిస్తున్న పలు గ్రామాల ప్రజలు

పరిహారం కోసం ఆందోళన

ప్రజాశక్తి - యానాం

నష్ట పరిహారం ఇవ్వాలని దరియాలతిప్ప, సీతారామ నగర్, దొమ్మేటిపేట గ్రామాల ప్రజలు శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ దరియాలతిప్ప ఐలాండ్ నెంబర్-3 సమీపంలో ఆగస్టు 22 తేదీ అర్ధరాత్రి ఒఎన్‌జిసి గ్యాస్ పైప్‌లైన్ లీక్‌తో ప్రజలు భయాందోళనకు గురయ్యామని అన్నారు. నష్టపరిహారం కోసం గత 19 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేపట్టిన అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆర్ఎఒ అంకిత్‌కుమార్, ఒఎన్‌జిసి అధికారులకు వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

మెడికవర్‌లో హోమ్ హెల్త్ కేర్ సేవలు

ప్రజాశక్తి - కాకినాడ

మెడికవర్ హాస్పిటల్స్‌లో హోమ్ హెల్త్ కేర్ సేవలు ప్రారంభం అయ్యాయి. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ హోం హెల్త్ కేర్ సేవలతో ప్రజల ఆరోగ్య సంరక్షణలో మెడికవర్ హాస్పిటల్స్ ముందంజలో ఉంటుందని అన్నారు. ఇంటి వద్దకే హెల్త్ కేర్ సేవలు అందుబాటులోకి రావడం ద్వారా రోగులకు తక్షణ వైద్య సహాయం అందుతుందన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ శుభాకరరావు మాట్లాడుతూ తమ హాస్పిటల్ అందిస్తున్న ఈ సేవల ద్వారా శాంపిల్ కలెక్షన్, నర్సింగ్, హౌస్ కీపింగ్ సేవలు, డాక్టర్ విజిట్, హెల్త్ చెకప్ ప్యాకేజీలు, మెడిసిన్ డెలివరీ, ఫిజియోథెరపీ, టెలికన్సల్టేషన్, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు 040 6833 4455 నంబర్‌కి కాల్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. అనంతరం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జైసన్ ఇసాక్, ఆపరేషన్స్ మేనేజర్ లింగయ్య, నర్సింగ్ సూపరింటెండెంట్ సంతోష్‌నాయక్, హెచ్‌అర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు

లయన్స్ క్లబ్ ఆధ్వార్యాన పేదవానికి ఇల్లు

ప్రజాశక్తి - తాళ్లరేవు

దాతల సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వార్యాన తాళ్లరేవు జెల్లావారిపేటకు చెందిన నేరేడుమిల్లి ఏడుకొండలుకు రూ.3 లక్షలతో నిర్మించిన గృహాన్ని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు శనివారం ప్రారంభించారు. స్థానిక క్లబ్ వ్యవస్థాపకులు వల్లీబాబు జయంతి సందర్భంగా సీతారామపురం లోని ధీరుభాయి అంబానీ ఎర్లీ ఇంటర్వెన్షన్ కేంద్రంలో వికలాంగ చిన్నారులకు, సిహెచ్‌సిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. తొలుత వల్లీబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పొన్నాడ పేరయ్య రాజు అధ్యక్షతన జరిగిన సభలో కోటేశ్వరరావు మాట్లాడారు. వల్లీబాబు లేకపోయినా ఆయన పేరుమీద విద్యా ట్రస్టు ఏర్పాటు చేసి అనేక మంది పేద విద్యార్థులకు, పాఠశాలలకు సాయం అందివ్వడం అభినందనీయమన్నారు. క్లబ్‌ను నిర్వహిస్తున్న సభ్యులకు బ్యాడ్జీలు అందజేశారు. కోటేశ్వరరావు, రూప దంపతులను లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ గవర్నర్ ఈశ్వర్‌కుమార్, పెదిరెడ్డి ఉమామహేశ్వరరావు, క్లబ్ కార్యదర్శి నరేంద్ర రెడ్డి, కట్టా ఆదినారాయణ, ప్రతినిధులు బిళ్లకుర్తి శ్రీనివాసరెడ్డి, వినోద్, సతీష్ రాజు, చోడే శ్రీ నివాస్, మాలతి, ధూళిపూడి వెంకటరమణ, నున్న దత్తు, కరిమల స్వామి, వుంగరాల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



గృహాన్ని ప్రారంభిస్తున్న లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కోటేశ్వరరావు

అవినీతి రహిత సమాజం అవసరం

ప్రజాశక్తి - కాకినాడ, గండేపల్లి

అవినీతి రహిత సమాజం అవరమని లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ నగరంలోని వివేకానంద పార్క్‌లోని గాంధీ నగర్ శాఖా గ్రంథాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిపై అవగాహన అవసరమని, సమాజంలో అవినీతికి పాల్పడే వారిని ప్రోత్సహించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు. అలాగే గండేపల్లి మండలం సూరంపాలెం పవర్ గ్రిడ్ కార్పొరేషన్‌లో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి డి.శ్రీహరిరాజు పాల్గొని మాట్లాడారు. ప్రతి పౌరుడు అవినీతిని అరికట్టడంలో భాగమవ్వాలని పిలుపునిచ్చారు. డిజిఎం పవన్‌కుమార్ మాట్లాడుతూ విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం పవర్ గ్రిడ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పవర్‌గ్రిడ్ మేనేజర్లు కోటేశ్వరరావు, నవీన్, సంస్థ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఆదిత్య యూనివర్సిటీలో ఒఎన్‌జిసి కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహించిన విజిలెన్స్ వారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒఎన్‌జిసి చీఫ్ జనరల్ మేనేజర్ విజిలెన్స్ భాస్కర్ గంగూలీ, చీఫ్ జనరల్ మేనేజర్ ఇన్‌ఛార్జ్ విజిలెన్స్ కె.సోమశేఖర్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ రవి తంగజన్, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బి.సౌజన్య మాట్లాడారు. కళాశాల అధ్యాపకుడు ఎం.గోవర్ధన్‌రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు. అనంతరం విజిలెన్స్ సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన, ఉపన్యాసం, నినాదం పోటీలు నిర్వహించి మొదటి, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు అందజేశారు.



కాకినాడలో ప్రతిజ్ఞ చేస్తున్న లైబ్రేరియన్

3 నుంచి డిప్యూటీ ఎంపిడిఒలకు శిక్షణ

ప్రజాశక్తి - సామర్లకోట

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై డిప్యూటీ ఎంపిడిఒలకు రెండు రోజుల శిక్షణ ఈ నెల 3వ తేదీ నుంచి ఇస్తున్నట్లు స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ కెఎన్‌వి.ప్రసాద్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5 ఉమ్మడి కోస్తా జిల్లాలకు చెందిన డిప్యూటీ ఎంపిడిఒలకు 3వ తేదీ నుంచి 13 తేదీ వరకూ 4 బ్యాచులుగా శిక్షణ ఉంటుందన్నారు.

In the Court of the 3rd Addl. District Judge, Kakinada

E.P. No. 31/2025 in O.S. No. 123/2014

Between:
Dadala Nagamani ...*D.Hr/Plaintiff*
AND
Palika Seshu, S/o. Veeranna, aged 52 yrs, Nil, D.No. 3-9-7, Recherlapeta, Kakinada. ...*J.Dr/Defendant*

Hg: 03-11-2025

పై నెంబరు కేసులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక తప్పించుకుని తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తం పై కేసును శ్రీ కోర్టు వారు **ది. 03-11-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** వాయిదా వేసినారు. అట్లు మీరు హాజరు కానిచో ఎక్స్‌పార్టీ అగుదురు.

A.V.Ch.S.S.Murthy
Smt. A.Satyavathi
A.Sidhvi Ramana Kashyap
Advocates, D.No.67-3-13/A
Ashok Nagar, Kakinada
Cell: 9848338335

పేరు మార్పు

పెద్దాపురం మండలం, పెద్దాపురం పట్టణానికి చెందిన **జామి హర్షిణి,** తండ్రి: జామి ప్రకాష్ తన కుమార్తె పేరు ఆధార్ కార్డ్ నందు **జామి చిన్నారి** గా తప్పుగా నమోదు కాబడినది. తన అసలు పేరు **జామి హర్షిణి** గా పదవ తరగతి సర్టిఫికెట్ నందు ఉన్నదని తెలియజేయుచున్నాను.

జామి ప్రకాష్
డోర్ నెం. 10-1-43,
పెద్దాపురం మండలం, పెద్దాపురం
సెల్: 7093218497

పాస్‌పోర్టు పోయినది

చిరతపూడి శివారు, కొంబత్తులవారి పేట చెందిన బీర వెంకటలక్ష్మి అనునేను మా ఇంటి వద్ద నుండి అంబాజీపేట జిరాక్స్ నిమిత్తం మోటర్స్ సైకిల్ మీద వెళుతుండగా దారి మధ్యలో నెంబర్ **M1136537** పాస్‌పోర్టు పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ అందజేయగలరు.

బీర వెంకటలక్ష్మి
W/o. రామకృష్ణ
కొంబత్తులవారి పేట, చిరుతపుడి శివారు
అంబాజీపేట మండలం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 7673979984

డాక్యుమెంటు పడిపోయినది

పాము S.గౌరీ వరప్రసాద్, S/o. వెంకట్రావు, డో.నెం: 2-22, శానిపల్లిలంక శివారు, పొట్టిలంక, అయినవిల్లి మండలంకి చెందిన నేను ది. 9-08-2025వ తేదీన మా ఇంటి దగ్గర నుండి అయినవిల్లి జిరాక్స్ తీసుకొనుటకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, ముమ్మిడివరం నగర పంచాయతీలో S.No. 364-2, స్థలమునకు సంబంధించిన ముమ్మిడివరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిష్టర్ కాబడిన డాక్యుమెంట్ ది. **02-09-2023 దస్తావేజు నెం. 4733/2023** గల డాక్యుమెంటును తీసుకుని బైక్‌పై వెళ్ళుచుండగా మార్గ మధ్యలో జారి పడిపోయినది. దొరికిన వారు ఈ అడ్రస్‌కు అందజేయగలరు.

పాము S.గౌరీ వరప్రసాద్
S/o. వెంకట్రావు, డో.నెం. 2-22,
శానిపల్లిలంక శివారు, పొట్టిలంక, అయినవిల్లి మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్: 9704113772

NOTICE

(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE V ADD. CIVIL JUDGE (JUNIOR DIVISION): KAKINADA
I.A.364/2025 in O.S.No.643 of 2025

Between :
1) Gunda Mutyalarao
2) Gunda Sathibabu ..Petitioners/Plaintiffs
and
1) Kamireddy Anitha
2) Velugubantla Satyanarayana Murthy
3) Kamireddy Chakrarao ...Respondents/Defendants

To,
Velugubantla Satyanarayana Murthy, S/o.Muniyya, aged 70 years, R/o.Door No.43-3-11, Vijaya Rice Mill area, Tilak Street, Kakinada, Kakinada Urban Mandal, Kakinada District., Kakinada Junior Civil Judge Court Jurisdiction. **(Respodent No.2/Defendant No.2)**

That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that you shall appear before the Hon'ble Court on **12-11-2025** either in person or through your advocate at **10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of notice published as per the orders of the Hon'ble Court dated:15-10-2025

BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street,
KAKINADA. Cell: 9848945055

SUMMONS

(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE V ADD. CIVIL JUDGE (JUNIOR DIVISION): KAKINADA
O.S.No.643 of 2025

Between :
1) Gunda Mutyalarao
2) Gunda Sathibabu ..Plaintiffs
and
1) Kamireddy Anitha
2) Velugubantla Satyanarayana Murthy
3) Kamireddy Chakrarao ...Defendants

To,
Velugubantla Satyanarayana Murthy, S/o.Muniyya, aged 70 years, R/o.Door No.43-3-11, Vijaya Rice Mill area, Tilak Street, Kakinada, Kakinada Urban Mandal, Kakinada District., Kakinada Junior Civil Judge Court Jurisdiction. **(Defendant No.2)**

That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that you shall appear before the Hon'ble Court on **12-11-2025** either in person or through your advocate at **10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble Court dated:15-10-2025

BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street,
KAKINADA. Cell: 9848945055

ఘనంగా పుదుచ్చేరి విమోచన దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణంలో పుదుచ్చేరి విమోచన దినోత్సవ వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆర్ఎఒ అంకిత్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఎస్‌పి వరదరాజన్ శాంతికపోతాలను, త్రివర్ణ బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. అనంతరం పుదుచ్చేరి పోలీస్, హోంగార్డులు, ఐఆర్‌బి పోలీస్, వివిధ పాఠశాలల విద్యార్థులు కవాతు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విమోచన దినోత్సవంలో ఆర్ఎఒ అంకిత్, ఎంఎల్ఎ గొల్లపల్లి

పేరు మార్పు

నేను దుమ్ముల గంగాద్రి, తండ్రి: యరకయ్య, డోరు నెంబరు: 1-110/1, పాత ఎస్.సి. పేట, భోగాపురం గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.

నా యొక్క కూతురు **దుమ్ముల బేబి** (పాత పేరు)ను **దుమ్ముల అలేఖ్య** (కొత్త పేరు) గా మార్చుకున్నాం. ఇకమీదట నా కూతురు పేరును అన్ని ప్రయోజనాలు కోసం **దుమ్ముల అలేఖ్య** (కొత్త పేరు)గా అని పిలుస్తారు.

రేషన్ కోసం మత్స్యకారుల ఎదురుచూపు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

తుపాను ప్రభావంతో నష్టపోయిన తీర ప్రాంత మత్స్యకారులకు ప్రభుత్వం కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని పంపిణీ చేయాలని ప్రకటించింది. శనివారం ఉప్పాడలో ఉన్న రేషన్ దుకాణాల వద్ద మత్స్యకారులు పడిగాపులు కాశారు. రేషన్ డీలర్ల వద్ద నుంచి సరైన సమాధానం రాకపోవడంతో మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉచితంగా ఇవ్వమన్న బియ్యం డీలర్లకు ఇంకా అందలేదని డీలర్లు తెలిపారు. ఉచిత బియ్యం ఎప్పుడు ఇచ్చేది ప్రకటిస్తే రేషన్ దుకాణాలు చుట్టూ తాము తిరిగే పరిస్థితి ఉండేది కాదని పలువురు మత్స్యకారులు అభిప్రాయపడ్డారు.



రేషన్ దుకాణం వద్ద క్యూ కట్టిన మత్స్యకారులు

సవరణ

ది. 27-9-2025వ తేదీన ప్రజాశక్తి తూర్పుగోదావరి జిల్లా 6వ పేజీలో ప్రచురించబడిన **జి.దిలీప్ కుమార్ గారి ఒరిజినల్ దస్తావేజు నెం. 5245/2017, dt. 23-9-2017 ప్రకటనలో రాజానగరం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో** అని వేయుటకు బదులుగా **పిడింగొయ్య సబ్‌రిజిస్ట్రార్ వారి ఆఫీసులో** అని పొరపాటుగా ప్రచురించబడినది. దానికి బదులుగా **దస్తావేజు నెం. 5245/2017, dt. 23-9-2017 రాజానగరం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో** అని సరిచేసి చదువుకొనగలరు అని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

జి.దిలీప్‌కుమార్
సెల్: 9176099143

ఎస్‌డి కళాశాలకు ఉత్తమ గ్రేడ్

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బి ప్లస్ ప్లస్ గ్రేడ్ లభించింది. ఇటీవల నాక్ 4వ సైకిల్‌లో గత నెల 15న జరిగిన అసెస్మెంట్‌లో 2.79 సిజిపిఎ స్కోర్‌తో బి ప్లస్ ప్లస్ గ్రేడ్‌ను సాధించిందని ప్రిన్సిపల్ డాక్టర్ వి.అనంతలక్ష్మి తెలిపారు. ఇది 3వ సైకిల్‌లో సాధించిన 2.37 స్కోరు కంటే గణనీయమైన మెరుగుదలను సూచిస్తుందన్నారు. నాణ్యమైన విద్యను అందించడంలో కళాశాల యొక్క నిబద్ధతకు, నిరంతర అభివృద్ధి పట్ల కళాశాల అంకితభావానికి ఈ విజయం నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సువర్చల, ఐక్యూఎసి కోఆర్డినేటర్ ఎం.వసంతలక్ష్మి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులకు ఆమె అభినందనలు తెలిపారు.



వివరాలను వెల్లడిస్తున్న ప్రిన్సిపల్ అనంతలక్ష్మి



అన్నదానంలో పాల్గొన్న యాత్రికులు

వల్లభునికి రూ.4.12 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు రూ.4.12 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,69,700, అన్నదాన విరాళాల ద్వారా రూ.1,09339, కేశఖండన ద్వారా రూ.6,480, తులాభారం ద్వారా రూ.600, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.26,655 వెరసి రూ.4,12,774 ఆదాయం సమకూరిందని ఆయన తెలిపారు. ఆలయానికి వచ్చిన యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

సంస్మరణ సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలని ఎపి ఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని రంగవల్లి నగర్ వద్ద ప్రజా సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతిని పురస్కరించుకుని నవంబర్ నెలంతా వివిధ ప్రాంతాల్లో సంస్మరణ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కొండ దుర్గారావు, వల్లూరి రాజబాబు, కె.రామలింగేశ్వర రావు, ఎల్లే సత్తిబాబు, కుంచె అంజిబాబు, మడికి సత్యం, కడితి సతీష్, డొక్కులూరి సంగీత, తదితరులు పాల్గొన్నారు. హాజరయ్యారు.

నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

ఆర్.ఓ.సి. నెం.10999/2020-ఎ16 తేది.31-10-2025

వేలం నోటీసు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో గల ఈ దిగువ తెలిపిన ప్రదేశములలో రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ యొక్క 56 కొబ్బరిచెట్లు ఫలసాయమును ఒక సంవత్సరము కాలమునకు అనగా ది. 15-11-2025 తేది నుండి 14-11-2026 వరకు ఫలసాయము అనుభవించు గుత్తహక్కులు మంజూరు చేయు నిమిత్తం ది. 11-11-2025వ తేదీన ఉదయం గం॥ 11.00లకు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

వ. నెం.	ఫలవృక్షము వివరములు	మొత్తం చెట్లు	రాజమహేంద్రవరం నగరపాలక సంస్థవారు సిఫార్సు చేయబడిన ప్రారంభ ధర (సంవత్సరమునకు)	ధరావత్తు రుసుము (రూ.)	సాల్వెన్సీ (రూ.)
1	స్వరాజ్యనగర్ పార్కు, వర్మి కంపోస్ట్ యూనిట్	20	రూ.45,000/-	రూ.11,500/-	రూ.25,000/-
2	ఐ.ఓ.సి.ఎల్. కాలనీ	22			
3	స్వరాజ్యనగర్ పార్కు, క్రైస్ట్ బాప్టిస్ట్ చర్చి సమీపమున	8			
4	సూర్యనమస్కార పార్కు, లాలాచెరువు	3			
5	ఆనం కళాకేంద్రం, సుబ్రహ్మణ్య మైదానం	3			

వేలం పాటలో పాల్గొనుటకు ఆసక్తిగా ఉన్న పాటదారులు డిపాజిట్టు సొమ్ము నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ (కమిషనరు, నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం వారి పేరున) మరియు నిర్దేశించిన సొమ్ముకు సాల్వెన్సీ సర్టిఫికెట్‌ను పాటకు ముందు సమర్పించవలెను.

ధరావత్తు నిమిత్తం చెల్లించిన డి.డి. మరియు సాల్వెన్సీ తెచ్చువారు తమ యొక్క ఫొటో మరియు సంతకములతో కూడిన గుర్తింపు కార్డు ఈ కార్యాలయమునకు దాఖలు చేసి పాటలో పాల్గొనవలెను. ఏ కారణము తెలుపకయే వేలమును వాయిదా వేయుటకు లేదా రద్దుపరచుటకు నగరపాలక సంస్థ, కమిషనరు వారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో రెవెన్యూ ఆఫీసరు-1 గారిని సంప్రదించవచ్చును.

__షరతులు:__ 1) వేలము నందు పాల్గొనదలచినవారు తమ ఫొటో మరియు సంతకముతో కూడిన ఆధార్ కార్డు అందచేసి వేలం నందు పాల్గొనవలెను. ఇతరులకు ఆథరైజేషన్ ఇచ్చుట అనివార్యమైనప్పుడు అట్టి ఆథరైజేషను నోటరీ అఫిడవిట్ ద్వారా (ఫొటో, పూర్తి చిరునామాతో సహా) సమర్పించవలెను. ఇతరులు ఎవ్వరికీ అనుమతి లేదు.
2) వేలం ఖాయపరచిన తదుపరి గుత్తదారుడు గుత్త సొమ్మును ఏడు (7) రోజులలో చెల్లించవలెను.
3) గతములో పాడుకొని కోర్టు కేసులు ఉన్న వారు మరియు నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఏ విధమైన బకాయిలు ఉన్న వారు పాటలో పాల్గొనుటకు అనర్హులు.

సం/- **కమిషనరు**
నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

మహారాజశ్రీ అమలాపురం సివిలు జడ్జి (సీనియరు డివిజన్) వారి కోర్టులో
E.P. 19/2020, O.S. 152/2003 (S.C.J.C., భీమవరం)

Between:
DHr: రెడ్డి అండ్ రెడ్డి Imports and Exports, రి.బై ఇట్స్ మేనేజింగు పార్టనరు: జి.ఆర్.కె.రెడ్డి, భీమవరం
Vs
JDrs: 2. కట్టా నానాజి, తండ్రి: లేటు శ్రీహరి, గోడిలంక, అల్లవరం మండలం.
3. కట్టా బ్రహ్మాజీ, తండ్రి: లేటు శ్రీహరి, గోడిలంక, అల్లవరం మండలం.

పైన పేర్కొన్న E.P. గ్రంథములో 2, 3 JDrs అయిన మీకు వేలం నోటీసులు ఎన్నిసార్లు పంపినప్పటికి డిక్రీ అమలు విషయము తెలిసివుండి డిక్రీ బాకీ ఎగవేయు దురుద్దేశ్యముతో బుద్ధిపూర్వకముగా నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మీపై అమలు జరగవలసిన వేలం నోటీసులు ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తం **ది. 13-11-2025వ సం॥రం తేదీకి వాయిదా వేసినారు. కావున వాయిదా తేది ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై స్వయముగా గాని, వకీలు ద్వారా గాని ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు E.P. గ్రంథము తీర్మానించబడును.

వి.నాగేశ్వరరావు
DHr తరపు అడ్వకేటు
అమలాపురం
అమలాపురం
ది.31-10-2025
సెల్: 9948882983

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No.391/2023 in O.S.No.342/2023

వాది / పిటీషనర్ :
Budda Raju Venkata Narasimha Raju
ప్రతివాది/రెస్పాండెంట్ :
Padamati Venkateswara Rao & 3 Others
3వ ప్రతివాది/రెస్పాండెంట్:
Padamati Prasantha Kumar, S/o.P.Venkateswara Rao, Male, Aged 39 Yrs, Pvt. Employee, R/o.D.No.1-310, Kotimaraka, Bellampudi Village, P.Gannavaram Mandal, Dr.B.R.Ambedkar, Konaseema District, A.P. Pin.533274. KJCJC.

పై నెంబరు దావా గ్రంథములో 3వ ప్రతివాది/రెస్పాండెంట్ I.A. Notice & దావా సమనులు పంపినను అందుకొనక సదరు 3వ ప్రతివాది /రెస్పాండెంట్ Avoid చేయుచున్నారు. ది.20-11-2025 ఉదయం 10.30 లకు పై శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా గాని అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలుపుకోనిచో సదరు ప్రతివాది /రెస్పాండెంట్ పై Exparte ఉత్తర్వులు జారీ చేయుటకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

Alluri Sivaji Raju, Advocate,
D.No.24-11-7/1, Court Street,
Srirampuram, Bhimavaram.
Date:31-10-25 Cell: 94402 21139

మహారాజశ్రీ గౌరవనీయులైన 7వ అదనపు జిల్లా జడ్జి, పెద్దాపురం వారి కోర్టులో
(మైనరు అయిన చెల్లె జాస్మిన్, వయస్సు 14 సం॥లు)
గార్డియన్ ఓ.పి.నెం.110 / 2025

పార్టీలు:
చెల్లె వేణి ...**పిటీషనరు**
మరియు
నిల్ ...**రెస్పాండెంటు**

పై పిటీషనరు మైనరు అయిన చెల్లె జాస్మిన్ కి గార్డియన్ గా నియమించమని మరియు సదరు మైనరు చెల్లె జాస్మిన్ తాలూకు షెడ్యూలు దాఖలా ఆస్థిని మైనరు యొక్క అభివృద్ధి మరియు భవిష్యత్తులో సదరు మైనరు చదువులు వగైరాల ఖర్చులు నిమిత్తం అమ్ముటకు అనుమతి ఇవ్వమని దాఖలు చేసిన పై పిటీషన్ పై కోర్టులో ది.13-11-2025 వ సం॥రం తేదీకు వాయిదా అయి వున్నది. కావున పై పిటీషన్లో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరము ఉన్న మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట **ది.13-11-2025వ సం॥రం తేదీ ఉదయం గం॥ 10-30 ని॥లకు** పై కోర్టు ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకో గలరు. లేని యెడల పై పిటీషను మీ పరోక్షమున నిర్ధారింపబడును.

__**మైనరు తాలూకు ఆస్థుల వివరములు**__

__***ఐయిటమ్ నెం.1:***__ కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, పెద్దాపురం సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన సూరంపాలెం గ్రామ పంచాయితీకి చెందిన సూరంపాలెం గ్రామం తాలూకు జిరాయితీ మెరక ఆర్.యస్.నెం. 23/3రు లో య.0-23 ట్లు భూమి, ఆర్.యస్.నెం. 24 రు లో య.(0-12ట్లు, ఆర్.యస్. నెం.23/3సి రు లో య.0-15 ట్లు వెరశి య.0.50 ట్లు భూమికి యిందుకు హద్దులు **తూర్పు:** దాట్ల సోమరాజు వగైరాల భూమి. **దక్షిణం:** కుంచే చిన విష్ణుమూర్తి గారి భూమి. **పడమర:** అల్లం సుబ్బలక్ష్మి గారు చెల్లే సామ్యూల్ రాజు గారు, బచ్చల హేమలత గార్లకు విక్రయించిన భూమి. **ఉత్తరం:** రోడ్డు. సదరు హద్దుల మధ్య గల *య.0-50 ట్లు లేక 0-202* హెక్టార్లు భూమి...

__***ఐటమ్ నెం. 2:***__ కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, జగ్గంపేట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన యర్రంపాలెం గ్రామ పంచాయితీకి చెందిన యర్రంపాలెం గ్రామం తాలూకు జిరాయితీ మెరక రి.స.నెం.267/2బి ర పూరాయ.1-50 ట్లు లో పడమర వైపు య.1.00 ట్లు లేక 0.404 హెక్టార్లు భూమికి హద్దులు. **తూర్పు:** చెల్లే సామ్యూల్ రాజుకు చెందచేసిన భూమి. **దక్షిణం:** చెల్లే వీరనాగమ్మ వగైరాల భూమి. **పడమర:** అల్లం వీరభద్రరావు గారి భూమి. **ఉత్తరం:** కొత్త రామమూర్తి గారి భూమి. సదరు హద్దుల మధ్య గల య.1-00 ట్లు లేక 0-404 హెక్టార్లు భూమి అందలి మామూలు మార్గములు, నీటి వనర్లు, ఈజిమెంటు హక్కులతో సహా....

శ్రీ జె.బి.యస్. బాపూజీ
శ్రీ యన్.కాశీ సోమేశ్వరరావు
అడ్వకేట్స్, డోర్ నెం.23-16-39/3,
ఫ్లాటు నెం. 102, అమరావతి రెసిడెన్సీ,
హరిపురం, రాజమహేంద్రవరం.
సెల్: 98664 72266